# 31

# తండ్రిలాగా, కుమారుడు

## యూదా రాజైన ఆమోను

## (2 రాజులు 21:19-26)

మా మనమడు కామ్డెన్ (Camden) సుమారు ఏడెనిమిది సంవత్సరముల వయస్సులో అతడు కొన్ని సార్లు “అదే పదార్థముతో చేయబడినది” (Chip Off the Old Block)[1], అని వ్రాయబడిన టీ షర్టు ధరించినప్పుడు, అతని తండ్రి, నా అల్లుడు అయిన డాన్ (Dan), “అదే పదార్థం” (The Old Block) అని పేరున్న టీ షర్టు దానికి సమానమైన జతగా ధరించేవాడు. ఆమోనును మనం వివరించాలనుకొన్నట్లయితే, యోషీయాకు ముందు[2] మనష్షేకు తరువాత వచ్చిన యూదా రాజు అతడు తన తండ్రిలాంటి వాడని బహుశా చెప్పవచ్చును.

యూదా రాజులలో మనష్షే బహుశా బహు చెడ్డవాడు. అతని పాపములను బట్టి దేవుడు యూదా రాజ్యాన్ని నాశనం చేయాలని నిర్ణయించుకొన్నాడు (2 రాజులు 21:10-15). అతని జీవిత చివరిదినములో, మనష్షే మారుమనస్సు పొందాడు; అయితే అతని మారుమనస్సు అతడు చేసిన చెడును దిద్దుటకు చాలా ఆలస్యమై పోయినది. మనష్షే మరణాన్ని గురించి చెప్పిన తరువాత 2 రాజులు అతని తరువాత వచ్చే రాజును క్రింది విధంగా వివరించింది:

> ఆమోను ఏలనారంభించినప్పుడు ఇరువది రెండేండ్లవాడై యెరూషలేమునందు రెండు సంవత్సరములు ఏలెను, అతని తల్లి యొట్బయూరి వాడగు హారూసు కుమార్తెయైన మెషుల్లెమెతు. అతడు తన తండ్రియైన మనష్షే నడిచినట్లు యెహోవా దృష్టికి చెడునడత నడిచెను. తన పితరుల దేవుడైన యెహోవాను విసర్జించి యెహోవా మార్గమందు నడువక తన తండ్రి ప్రవర్తించినట్లు తానును ప్రవర్తించుచు, తన తండ్రి పూజించిన విగ్రహములను తానును పూజించెను. ఆమోను సేవకులు అతని మీద కుట్ర చేసి అతని నగరునందు అతని చంపగా దేశపు జనులు రాజైన ఆమోను మీద కుట్రచేసిన వారినందరిని చంపి అతని కుమారుడైన యోషియాకు అతనికి మారుగా పట్టాభిషేకము చేసిరి … . ఉజ్జా యొక్క తోటలో అతనికి కలిగిని సమాధియందు అతడు పాతిపెట్టబడెను, అతని కుమారుడైన యోషీయా అతనికి మారుగా రాజాయెను (2 రాజులు 21:19-26).

ఇప్పుడు మనకు ఆమోనును గూర్చి ఏమి తెలుసు? అంతెక్కువ తెలియదు. అతడు దేవుని మార్గములను విసర్జించి విగ్రహాలను ఆరాధించుట ద్వారా తన తండ్రి అడుగుజాడలలో నడిచాడు. అతడు రహస్య హత్య గావింపబడుటతో, అతని కొద్ది పరిపాలన హింసతో ముగిసింది. అతడు పాతిపెట్టబడ్డాడు కాని రాజుల సమాధులలో కాదు. అంతవరకే మనకు తెలుసు. అయినప్పటికి, అతడు తన తండ్రిలాంటి వాడని చెప్పటమే చాలా తెలియజేస్తుంది. మొదట ఆ ప్రాంతములో నివసించిన కనానీయులంత చెడ్డవాడు మనష్షే; అతడు బయలును ఆరాధించాడు, దేవుని మందిరములో దేవతలకు బలిపీఠములను నిలిపాడు, అతని కుమారులలో ఒకని అగ్నిగుండం దాటించాడు, జ్యోతిష్కులను సంప్రదించాడు

మరియు నిరపరాధుల రక్తాన్ని ఒలికించాడు. అనేకమైన అవే పాపాలను ఆమోను చేసియుంటాడని స్పష్టం. అతని హింసాత్మక మరణం అతనికి తగినదే.[3]

ఆమోను పరిపాలన నుండి మనమేమి నేర్చుకొంటాము? పిల్లలు తరచు నిశ్చయముగా కాకపోయినా – తలిదండ్రుల లాంటివారవుతారు. నీవు పెద్దవాడవు అవుతుండగా, నీ తల్లిలాగానో, నీ తండ్రిలాగానో మాట్లాడటమో లేక పని చేయటమో గమనించావా? నీవెప్పుడైనా "ఓ, లేదు! నేను నా తలిదండ్రులులా మారటం లేదు" అని చెప్పావా? తలిదండ్రులు తమ పిల్లల మీద ఎంతో ప్రభావాన్ని చూపుతారు, పిల్లలు తమ తలితండ్రులులాగా అవుతారు. మనకు అది ఎలాంటి అర్థాన్ని యిస్తుంది? మనం మంచి కొరకు మన పిల్లల పట్ల తగినంత ప్రభావాన్ని చూపించాలి! వారికి అది నేర్పుటలో ఒక పద్ధతేమంటే, భక్తిగా జీవించి వారికి మంచి మాదిరిగా ఉండటం. పిల్లలు ఎల్లప్పుడు మనం చెప్పేది వినక పోవచ్చును, బహుశా వారు మనం చేసేది చూచి, మనం ఉన్నట్లు ఉంటారు. మన పిల్లలు మనకులా ఉన్నారు అని సంతోషించేలా మనం జీవించాల్సిన అవసరం ఉంది.

---

సూచనలు

[1]"Chip off the old block" అంటే, "అదే పదార్థముతో చేయబడినది" అని అర్థం. మరో విధంగా, కుమారుడు తన తండ్రిలా ఉన్నాడు. [2]ఆమోను యూదాకు పదిహేనవ రాజై క్రీ.పూ. సుమారు 642–640 మధ్య పరిపాలించాడు. [3]అయితే, అతనిని చంపినవారు తమ్మును తామే చంపుకొన్నారు. తరచూ అలాగే జరుగుతుంది. హింస హింసను కంటుంది. "కత్తి పట్టుకొను వారందరు కత్తి చేతనే నశింతురు" (మత్తయి 26:52బి).